దివ్యాంగులకు ఉచిత బస్‌పాస్‌లు అందజేత

ఉచిత బస్‌పాస్‌లను అందజేస్తున్న సర్పంచ్ రాజశేఖర్‌రెడ్డి

యాచారం, డిసెంబర్ 9: కుర్మిద్ద గ్రామంలోని దివ్యాంగులకు ఉచిత బస్ పాస్‌లను సర్పంచ్ బందె రాజశేఖర్‌రెడ్డి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దివ్యాంగులు ఉచిత బస్‌పాస్‌లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మల్లేశ్, సముద్రాల ప్రవీణ్, పంది అంజి, ఎడ్ల సత్యనారాయణ, కన్నచారి, మల్కాపురం శివ శంకర్, పోలోజు కృష్ణయ్య చారి, కారోబార్ జాన్ తదితరులున్నారు.

పరిశ్రమల సందర్శనకు ఎంబీఏ విద్యార్థులు

మొయినాబాద్, డిసెంబర్ 9 : చిలుకూరులోని అరిస్టాటిల్ ఎంబీఏ పీజీ కళాశాలకు చెందిన మొదటి సంవత్సరం విద్యార్థులు శనివారం పరిశ్రమల క్షేత్రస్థాయి సందర్శనకు వెళ్లారు. హైదరాబాద్‌లోని లాలాగూడలో గల ఎలక్ట్రికల్ లోకో షెడ్–రైల్వేను సందర్శించారు. పరిశ్రమల సందర్శనలో భాగంగా 60 మంది విద్యార్థులు డాక్టర్ యూకే రావు, డాక్టర్ రాజేందర్‌రెడ్డి పర్యవేక్షణలో పరిశ్రమలను సందర్శించారు.

ఘనంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు

శంకర్‌పల్లి, డిసెంబర్ 9 : కార్తిక మాసం చివరి శనివారాన్ని పురస్కరించుకుని మున్సిపాలిటీ పరిధిలోని డీఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు ఘనంగా నిర్వహించారు. పూజా కార్యక్రమానికి వందల సంఖ్యలో దంపతులు హాజరయ్యారు. తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★Wanted Data Entry Operators/ Electricians at Tukkuguda. Salary: Rs.10,000/- to 18,000/- per month. Call: 8143977213.
NT-320786

★రామకృష్ణ గ్రూపు (A.P., న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

బీఆర్ఎస్ పాలనలోనే గ్రామాల అభివృద్ధి

షాద్‌నగర్, డిసెంబర్ 9 : బీఆర్ఎస్ పాలనలోనే గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాయని కేశంపేట ఎంపీపీ రవీందర్‌యాదవ్ అన్నారు. శనివారం కేశంపేట మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో తీవ్ర మంచినీటి కొరతను అధిగమించి ప్రతి ఇంటికీ సురక్షిత మంచి నీటిని అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందని, పల్లె ప్రగతి ద్వారా గ్రామాల్లో మౌలిక వసతులను కల్పించామని చెప్పారు. రైతులను ఆర్థికంగా ప్రోత్సహించేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, రైతు బంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్ వంటి పథకాలు రైతులకు ఎంతగానో ఉపయోగపడ్డాయని అన్నారు. రానున్న రోజుల్లో గ్రామాల్లో మరింత అభివృద్ధిని సాధించి ప్రజల మనస్సును గెలుచుకుంటామన్నారు. సమావేశంలో తహసీల్దార్ అజీమ్ అలీ, వైస్ ఎంపీపీ అనురాధ, ఇన్‌చార్జి ఎంపీడీవో రవి చంద్రకుమార్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గండ్ర జగదీశ్వర్, కో ఆప్షన్ సభ్యులు జమాల్‌ఖాన్, అధికారులు మనోహర్, భూపాల్‌రెడ్డి, డాక్టర్ నివేదిత, డాక్టర్ నిఖిత, నర్సింహులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు

మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ రవీందర్‌యాదవ్

అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

పనులను పరిశీలిస్తున్న జడ్పీటీసీ దశరథ్‌నాయక్

కడ్తాల్, డిసెంబర్ 9 : మండల కేంద్రంలో చేపట్టిన అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని జడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంలో రూ.50 లక్షలతో చేపట్టిన ఎంపీడీవో భవన నిర్మాణ పనులను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మండల కేంద్రంలో అన్ని మౌలిక వసతులు కల్పనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అదే విధంగా రూ.1.20 కోట్లతో నిర్మిస్తున్న తహసీల్దార్ కార్యాలయ పనులు పూర్తి కావొచ్చాయన్నారు. మండలంలో చేపట్టే అభివృద్ధి పనులకు రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో కడ్తాల్ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, సాలార్‌పూర్ ఎంపీటీసీ ప్రియ, గాన్గుమార్లతండా ఉప సర్పంచ్ పాండూనాయక్, నాయకులు కిషన్, పాండు తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

శిబిరంలో వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

షాబాద్, డిసెంబర్ 9: గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలు ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని రేగడిదోస్వాడ సర్పంచ్ ఎలికట్ట రాములు అన్నారు. శనివారం మండల పరిధిలోని రేగడిదోస్వాడ గ్రామంలో వెల్స్‌పన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేవెళ్ల పట్నం మహేందర్‌రెడ్డి మెడికల్ దవాఖాన సహకారంతో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో వైద్యులు గ్రామానికి చెందిన 237 మందికి ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఇందులో 41మందిని ఆపరేషన్ కోసం గుర్తించినట్లు, వారికి సోమవారం చేవెళ్ల దవాఖానలో ఉచితంగా ఆపరేషన్‌లు చేయనున్నట్లు వైద్యసిబ్బంది తెలిపారు. శిబిరంలో సర్పంచ్ రాములు మాట్లాడుతూ...ఉచిత వైద్య శిబిరాలు పేదలకు దేవుడిచ్చినా వరంలాంటివని చెప్పారు. కార్యక్రమంలో వెల్స్‌పన్ ఫౌండేషన్ జీఎం సురేఖ, ప్రాజెక్టు మేనేజర్ భద్రయ్య, పీఎంఆర్ దవాఖాన సిబ్బంది, వైద్య బృందం పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలి

కడ్తాల్, డిసెంబర్ 9 :సమాజంలో ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని ఎంపీపీ కమ్లీ మోత్యానాయక్ అన్నారు. మండల పరిధిలోని అన్మాస్‌పల్లి గ్రామంలో గల వీరాంజనేయస్వామి ఆలయంలో ప్రతి నెలా రెండవ శనివారం నిర్వహించే పూజా కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని పెంపొందించుకొని సన్మార్గంలో నడవాలన్నారు. ఆలయ ఆవరణలో నేనావత్ కమ్లీ–జాన్యానాయక్ దంపతులు తీర్థప్రసాదాలు, అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు లక్ష్మీనర్సింహారెడ్డి, శంకర్, ఎంపీటీసీలు శ్రీనివాస్‌రెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.

కడ్తాల్ : పూజలో పాల్గొన్న భక్తులు

వైభవంగా ఆలయ వార్షికోత్సవం

చేవెళ్లటౌన్ : చేవెళ్లలోని అయ్యప్ప స్వామి దేవాలయ వార్షికోత్సం, పడిపూజ శనివారం కనుల పండువగా జరిగింది. గురుస్వామి కృష్ణ ఆధ్వర్యంలో పడిపూజ నిర్వహించారు. వివిధ పూజల నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సుదర్శన్, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు వరం

- షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకరయ్య

ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శంకరయ్య

షాద్‌నగర్, డిసెంబర్ 9 : ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు వరమని ఎమ్మెల్యే శంకరయ్య అన్నారు. శనివారం షాద్‌నగర్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ అవకాశాన్ని మహిళలు సంపూర్ణంగా సద్వినియోగం చేసుకొని లబ్ధిపొందాలని కోరారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికీ రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 10 లక్షల వరకు ఉచిత వైద్యాన్ని అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని చెప్పారు. అనంతరం శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

ఇబ్రహీంపట్నం : మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే అవకాశాన్ని శనివారం ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపోలో ఆర్టీసీ అధికారులు ప్రారంభించారు. డిపో మేనేజర్ వెంకట్‌నర్సప్ప, స్పెషల్ ఆఫీసర్ జానకి, డిప్యూటీ డీఎం సరస్వతి, స్థానిక కౌన్సిలర్లు ఆకుల మమత, బర్ల మంగతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకురాళ్లు, నాయకులు పాల్గొని ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించారు.

చేవెళ్లటౌన్ : మండల కేంద్రంలోని బస్టాండ్‌లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించారు. మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా ఉచితంగా ప్రయాణించవచ్చని పలువురు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, సర్పంచ్ శైలజ, ముడిమ్యాల పీఏసీఎస్ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, వైస్ చైర్మన్ మల్లేశ్, ఉప సర్పంచ్ యాదయ్య, నాయకులు భీం భరత్, శ్రీనివాస్ యాదవ్, వెంకటస్వామి, సత్యనారాయణ, శ్రీనివాస్‌గౌడ్, మల్లారెడ్డి, శేఖర్ పాల్గొన్నారు.

ఉచిత మెడికల్ క్యాంపు

మెడికల్ క్యాంపులో పరీక్షలు చేస్తున్న వైద్యులు

ఆమనగల్లు, డిసెంబర్ 9 : కోనాపూర్ గ్రామంలో దివ్యాంగుల సంస్థ (సర్వ్) ఆధ్వర్యంలో కామినేని దవాఖాన సౌజన్యంతో ఉచిత మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశారు. ఈ క్యాంపును సర్పంచ్ కడారి మల్లమ్మ ప్రారంభించారు. క్యాంపులో దాదాపు 160 మందికి అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. మెడికల్ క్యాంప్‌లో సర్వ్ సంస్థ డైరెక్టర్ అనిల్‌కుమార్ గౌడ్, మినాక్షి, నాయకులు కడారి యాదయ్య, పంతూ , సర్వ్ సంస్థ సిబ్బంది, దవాఖాన సిబ్బంది పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/శంకర్‌పల్లి : 80966 77665
తాండూర్/కొడంగల్ : 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962